# నేరం లేని శిక్ష

వేమకోటి సీతారామశాస్త్రి ★ గుంటి పుండరీకాక్షయ్య

"మీరెలాగయినా గిరిగారితో చెప్పి మళ్ళా నా ఉద్యోగం నా కిప్పించండి" అన్నాడు రాముడు బ్రతిమాలే కళ్ళతో

"అసలు వుద్యోగం యెందుకు పోయింది? ఏదైనా దొంగతనం చేశావా?" అడిగాడు కుతూహలంతో

"లేదు బాబూ, ఆ వెంకటరమణ మూర్తి సాక్షిగా నే నలాంటి పని చెయ్య లేదు ఈ జీవితంలో చెయ్యను గూడా" అన్నాడు కళ్ళలో నీరు నింపుకుంటూ

వాడికి పద్దెనిమిది యేండ్ల కన్నా యెక్కువ వుండవు వాడి మాటల్లో యెంతో నిజాయితీ కనిపిస్తోంది

"మరి నిన్ను వుద్యోగం నుండి తీసేసినప్పుడు కారణమేమైనా చెప్పారా?"

"ఎం చెప్పలేదు నాకన్నా జూని యర్లను వుంచుకొని నన్ను తీసేశారు' అన్నాడు దీనంగా

"సరే యీ రాత్రికి నన్ను ఇంటిదగ్గర కలువు ఈలోగా నేను గిరితో చెప్పి చూస్తాను" అన్నాను సమాధానపరి

---


## యాజమాన్యం తదితర వివరాలు

## జ్యోతి

ఫారం 4 (8వ నిబంధన ప్రకారం)

| | |
|---|---|
| ప్రచురణ స్థలం | మద్రాసు |
| ఎంతకాలానికొకసారి | మాసపత్రిక |
| ముద్రాపకుని పేరు | శ్రీ డి హనుమంతరావు |
| జాతి | భారతీయుడు |
| విలాసం | 12, ఫ్రాన్సిస్ జోసెఫ్ స్ట్రీట్ మద్రాసు - 600 001 |
| ప్రకాశకుని పేరు | శ్రీమతి వి లీలావతి |
| జాతి | భారతీయురాలు |
| విలాసం | 40/1, మూసా సెయిట్ స్ట్రీట్ మద్రాసు - 600 017 |
| సంపాదకుని పేరు, జాతి, విలాసం | డిటో |
| పత్రిక యజమానులు | డిటో |

పై విషయాలు నాకు తెలిసినంతవరకూ వాస్తవమైనవని తెలియజేయుచున్నాను.



'నారీ నారీ నడుమ మురారి' రీతిన నిలబడ్డ పెద్దన్నయ్యా! పి. డి. ప్రసాద్ దర్శకత్వంలో తయారవుతున్న 'పెద్దన్నయ్యా' చిత్రంలో సంగీత, జగ్గయ్యా, ప్రభ

వుద్దేశ్యంతో.

గిరి, నేనూ స్నేహితులం. గిరికో బట్టల షాపు వుంది. రోజూ కాసేపు సాయంకాలం వాళ్ళ కొట్లోనే కాఫీ తెప్పించుకొని త్రాగుతూ, పిచ్చా పాటీ మాట్లాడుకొంటూ వుంటాం. గిరి సాహిత్యాభిమాని. పైగా మంచి వాక్చాతుర్యం వున్నవాడు. ఈరోజుల్లో యెంత కర్కశంగా 'మానవత్వం' బలై పోతుందో చూసి నొచ్చుకొనే నవనీతహృదయుడు. గిరి గురించి నాకు కలిగిన అభిప్రాయాలు ఇవి.

బట్టల షాపులో వున్న పనివాళ్ళలో రాముడు వొక్కడే చురుకయినవాడు. యెలాంటివాళ్ళచేతనయినా బట్టలు కొనిపించగల చాకచక్యం నేర్పూ వాడిలో వున్నాయి. గిరికి రాముడు మీద యెంతో నమ్మకం. లక్షలు విలువచేసే కొట్టును వాడి కప్పగించి వ్యాపారం పనిమీద విశాఖపట్నం వెళ్ళేవాడు.

అలాంటి సమయాల్లో గూడా నేను గిరి తిరిగి వచ్చేసరికి రోజూ మామూలు అమ్మకాలకన్నా, యెక్కువ డబ్బును ఇచ్చేవాడు రాముడు. అలాంటి రాముడ్ని గిరి వుద్యోగంలో నుండి తీసేశాడంటే నా కాశ్చర్యం వేసింది.

సాయంకాలం గిరి కొట్టుకు వెడితే ఇంకో కొత్త సేల్స్‌మన్ రాముడి స్థానంలో కనుపించాడు. గిరి కాఫీలు తెప్పించాడు.

"రాముడ్ని వుద్యోగం నుంచి తీసేశావట?" అడిగాను.

"యేం? వాడు నీ యింటికి రికమెండేషన్ కోసం వచ్చాడా?" అవులిస్తే పేగులు లెక్కపెట్టేస్తాడు గిరి.

"సహజం కదా! మిత్రుడవని నామాట వింటావని వాడికో నమ్మకం; అసలు వాడి తప్పేమిటి!"

"వాడు తప్పేమీ చేయలేదు" అన్నాడు గంభీరముద్రతో నిదానంగా కాఫీసిప్‌చేస్తూ.

"మరి వాడి వుద్యోగం...." అర్థోక్తిలో ఆగిపోతూ

నాకూ ఇష్టంలేదు కానీ తప్పలేదు."

"చాలా చిత్రంగా వున్నాయి నీ మాటలు" అన్నాను కొంచెం కోపంగా.

"అవును, జీవితంలాగానే మాటలు చిత్రంగా వుంటాయి. కానీ ఇది వ్యాపారం, ఇందులో స్నేహాన్నీ, కరుణనీ, విశ్వాసాన్నీ, నిజాయితీని మింగేసే రహస్యం వొకటి వుంది. మనిషికి మనిషి శత్రువుగా తయారవుతున్న రోజులివి. నీకు తెలియదు రాముడు వ్యాపారంలో యెదిగిపోయాడు. వాడు సామాన్యమయిన సేల్స్‌మన్ పరిధిని దాటిపోయాడు. ఈ బట్టల వ్యాపారంలో సగం గుట్టుమట్టులు వాడికి బాగా తెలుసు. యింక మిగిలిన సగం తెలుస్తే మన కొట్టుపక్క మరో కొట్టు పెట్టి కొంతకాలానికి మన వ్యాపారం మింగేసేటంత పోటీ దారుడయిపోతాడు. అందుకోసమే వాడ్ని తీసేశాను" అన్నాడు గిరి కర్కశంగానే. నేనింక మాట్లాడలేక పోయాను. అతని వాదన సబబుగానే కనిపించింది.

ఇంటికి చేరుకొనేటప్పటికి యెదురుగా రాముడు కనిపించాడు.

"లాభం లేదోయ్, చెప్పి చూశాను" అన్నాను; అంతకన్నా యేమీ చెప్పలేక పోయాను వివరాలు వాడికి.

"ఈ వున్న ఒక్క ఆశ కూడా పోయింది బాబూ వస్తాను" అన్నాడు నమస్కరించి.

'నేరం లేని శిక్ష' ననుభవిస్తున్నవాడి జీవితం, ప్రతిభ, సామర్థ్యంకు కూడా సమాధి కడుతున్న సమాజ వ్యవస్థ నా ముందు ప్రశ్నార్థకమై నిలిచింది. ★

---


## అరుణా

# ఆంధ్ర భాషా స్వబోధిని

### అరువది రోజులలో ఆంగ్లభాషను అభ్యసించండి

తెలుగు తెలిసిన వయోజనులు, స్త్రీలు టీచరు సహాయము లేకుండానే ఇంటి వద్దనే వుండి ఇంగ్లీషు నేర్చుకోవడానికి, మా "అరుణా ఆంగ్ల భాషా స్వబోధిని" కల్పతరువు వంటిది. మీ స్నేహితులతో ఇంగ్లీషులో మాట్లాడుకోవడానికి, ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుకోవడానికి, ఇంకెన్నో మీకు కావలసిన విషయాల్ని గురించి ఇందులో బొమ్మలతో సహా చక్కని తేలికైన ఉదాహరణలు వున్నాయి. మీ ఆంగ్ల భాషా విజ్ఞానము నిర్దుష్టంగానూ, ధారాళంగాను వుండేందుకు వీలుగా పూర్తి గ్రామరు పొందుపరుచబడివుంది. హైస్కూలు విద్యార్థులకు కూడా ఇది మిక్కిలి ఉపయోగకరమైనది:

త్రివర్ణ ముఖచిత్రముగల జాకెట్‌తో—క్యాలికో బైండు—దాదాపు 700 పేజీలు.

వెల: రూ. **10-00.** పోస్టేజి రూ. **2-00.** నేడే మీ కాపీకి **M.O.** చేయండి.

**SREE ARUNA BOOK HOUSE (J)**

**1/48, Narayana Mudali St., MADRAS-1**